బాలల రక్షణ చర్యలపై సమీక్ష

హైదరాబాద్,వెలుగు: బాలల రక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం హైదరాబాద్ కలెక్టరేట్‌లో అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ అపర్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్ శర్మన్, బాలల హక్కుల కమిషన్ చైర్మన్ జోగు శ్రీనివాస్, సిటీ సివిల్ కోర్టు లీగల్ సర్వీస్ సెక్రటరీ రాధిక, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ జైస్వాల్ మాట్లాడుతూ.. గతేడాది 151 పని ప్రాంతాల్లో తనిఖీలు చేసి 26 మంది బాలలను రక్షించామన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 553 చోట్ల తనిఖీలు చేసి 63 మంది బాలలను కాపాడామన్నారు. కార్యక్రమంలో డీఈవో రోహిణి, డీఎంహెచ్ వో డాక్టర్ వెంకటి తదితరులు పాల్గొన్నారు.

జూ పార్కులో రైనో డే సెలబ్రేషన్స్

- రైనో ఎన్ క్లోజర్‌ను దత్తత తీసుకున్న ఇండియన్ ఆయిల్ కంపెనీ

హైదరాబాద్, వెలుగు: నెహ్రూ జూ పార్కులో బుధవారం వరల్డ్ రైనో డే (ప్రపంచ ఖడ్గమృగ దినోత్సవం)ను నిర్వహించారు. జూపార్కు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ సెలబ్రేషన్స్ జరిగాయి. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులు జూపార్కును విజిట్ చేసి అందులోని రైనో ఎన్ క్లోజర్ ను దత్తత తీసుకున్నారు. ఈ ఎన్ క్లోజర్ లో 4 ఖడ్గమృగాలున్నాయని.. వీటి సంరక్షణకు సంబంధించిన బాధ్యతలు, మెయింటెనెన్స్‌ను ఇండియన్ ఆయిల్ కంపెనీ చూసుకుంటుందని జూ క్యూరేటర్ సుభద్రాదేవి తెలిపారు.

కంటోన్మెంట్ బోర్డును బల్దియాలో కలిపేద్దామా?

- ప్రజాభిప్రాయం చెప్పాలని ట్వీట్ చేసిన మంత్రి కేటీఆర్
- కేంద్ర రక్షణ శాఖ పరిధిలోని బోర్డు విలీనం సాధ్యమేనా ?
- బల్దియా, కంటోన్మెంట్ ల మధ్య పన్నుల్లో వ్యత్యాసాలు

కేటీఆర్ చేసిన ట్వీట్

కంటోన్మెంట్, వెలుగు:

" బల్దియాలో కంటోన్మెంట్‌ను విలీనం చేయాలని ఆ ప్రాంత ప్రజలు కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. వారి వాదనలతో నేను ఏకీభవిస్తున్నాను. దీనిపై మీ అభిప్రాయాలను కూడా చెప్పండి. " అంటూ కేటీఆర్ బుధవారం ట్వీట్ చేయగా వైరల్‌గా మారింది. అయితే బోర్డు విలీనం సాధ్యమేనా..? ఆర్మీ ప్రాంతాన్ని విలీనం చేయొచ్చా.. ? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత ఎంత..? కీలక నిర్ణయం కేంద్రానిదా..? రాష్ట్రానిదా..? అనే అంశాలపై చర్చ మొదలైంది. మరోవైపు కేంద్ర రక్షణ శాఖ ఆధీనంలోని కంటోన్మెంట్ బోర్డును బల్దియాలో కలపాలనే డిమాండ్ కొత్తకాలంగా ఉంది. బల్దియాకు , కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని తాగునీటి బిల్లు, ఇంటిపన్ను, నీటి సరఫరా, అభివృద్ధి తదితర విషయాల్లో చాలా వ్యత్యాసాలు ఉన్నాయి. బల్దియాతో పోలిస్తే కంటోన్మెంట్ ప్రజలు చాలా రకాలుగా నష్టపోతున్నారు. సిటీలో మధ్యలో ఉన్నా బోర్డు పరిధిలోని ప్రజలు రెండోస్థాయి పౌరులుగా పరిగణిస్తున్నారని, విలీనం చేస్తే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని స్థానికులు కొంతకాలంగా వాదిస్తున్నారు.

1998లోనే వచ్చిన డిమాండ్

దేశంలో 62 కంటోన్మెంట్‌బోర్డులు ఉండగా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు జనాభా, విస్తీర్ణం, వైశాల్యంలో అన్నిటికంటే పెద్దది. గతంలో ఈ బోర్డు పరిధి అల్వాల్, బోయిన్‌పల్లి, తార్నాక వరకు విస్తరించి ఉండేది. పలు పరిశోధనా సంస్థలు, యూనివర్సిటీలు వచ్చిన నేపథ్యంలో 40 ఏళ్ల కిందట తార్నాక ప్రాంతాన్ని బోర్డు పరిధి నుంచి వేరు చేసి బల్దియాలో కలిపేశారు. బోర్డును కూడా పూర్తిగా బల్దియాలో విలీనం చేయాలనే డిమాండ్ 1998లో ప్రజల నుంచి రాగా అప్పటి టీడీపీ ఎమ్మెల్యే సాయన్న అభ్యర్థన మేరకు సీఎం చంద్రబాబు కేంద్ర రక్షణ మంత్రి జార్జి ఫెర్నాండెజ్‌దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన ప్రధాని వాజ్‌పేయితో చర్చించగా బోర్డు విలీనంపై సూత్రప్రాయంగా అంగీకరించారు. దీనిపై బోర్డు పాలకమండలి ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే అప్పుట్లోనే ప్రక్రియ ముగిసేది. కానీ పాలక మండలి సభ్యులు వ్యతిరేకించడంతో తీర్మానం ఆమోదం పొందకుండా ఆగిపోయింది.

కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తే..

బోర్డును బల్దియాలో విలీనం చేయాలంటే ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ఒక నివేదిక రూపొందించి కేంద్రానికి పంపాలి. దీనిపై కేంద్ర రక్షణ శాఖ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో బోర్డు విలీనానికి రాష్ట్రం కేంద్రానికి ప్రతిపాదనలు పంపుతుందా..? ఒకవేళ పంపిస్తే దీనిపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకుంటుందా..? అనే అనుమానాలు వస్తున్నాయి.

క్విక్ బైట్స్

ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ సేవలు మరింత విస్తరించాలె

- మంత్రి కేటీఆర్

శంషాబాద్, వెలుగు: ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ సేవలను మరిన్ని ప్రాంతాలకు విస్తరింపజేయాలని మంత్రి కేటీఆర్ కోరారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దర్గా కాలిజ్‌ఖాన్ వద్ద ఏర్పాటు చేసిన ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌ను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పూర్ణిమ రామం ఆత్మ కూరి టెక్నాలజీ కేంద్రాన్ని ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి కేటీఆర్ ప్రారంభించారు. కంటి పరీక్షలు నిర్వహించే ఎక్విప్ మెంట్‌ను పరిశీలించారు. ఇనిస్టిట్యూట్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. 1987లో ప్రారంభమైన ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఎంతో పేద మంది పేదలకు కంటి చూపునిచ్చిందన్నారు.

'సమస్యపై ప్రశ్నిస్తే ఎగిరి తన్నిండు'

గ్రామస్థుడిపై టీఆర్ఎస్ సర్పంచ్ దాడి

వికారాబాద్,వెలుగు: నీటి సమస్య తీర్చమన్నందుకు గ్రామస్థుడిపై అధికార పార్టీకి చెందిన సర్పంచ్ దాడి చేసిన ఘటన వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలో జరగింది. దామాస్తాపూర్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ సర్పంచ్ జైపాల్ రెడ్డి బుధవారం తన అనుచరులతో మాట్లాడుతున్నాడు. అదే టైమ్‌లో అక్కడికి వచ్చిన గ్రామస్థుడు పిట్టల శ్రీను గ్రామంలో మంచినీటి పైప్ లైన్ పగిలినా ఎందుకు పట్టించుకోవడం లేదంటూ సర్పంచ్‌ను నిలదీశాడు. వెంటనే ఆవేశానికి లోనైన జైపాల్ రెడ్డి 'మాట్లాడుతుండగా మధ్యలో వస్తావా' అంటూ బూతులు తిడుతూ శ్రీనును కాలితో తన్నాడు. బాధితుడు శ్రీను మర్పల్లి పీఎస్ లో కంప్లయింట్ చేశాడు. సర్పంచ్ జైపాల్ రెడ్డిపై కేసు ఫైల్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

గాంధీ పేషెంట్లకు ప్రకృతి వైద్యం

- హాస్పిటల్ ఆవరణలో మెడిసినల్ ప్లాంట్స్ ఏర్పాటుకు ప్లానింగ్

పద్మారావునగర్, వెలుగు: గాంధీలో అడ్మిట్ అయ్యే పేషెంట్లు మరింత తొందరగా కోలుకోవడానికి హాస్పిటల్ లో ఔషధ వనం(మెడిసినల్ ప్లాంట్స్) ఏర్పాటుకు అధికారులు ప్లానింగ్ రెడీ చేస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు (టీఎస్ఎంపీబీ) డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, మూలికా వనం ఇన్ చార్జి మహ్మద్ రఫియుద్దీన్, టెక్నికల్ అడ్వయిజర్ జంగయ్యతో కలిసి హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.రాజారావు, ఆర్ఎంవో డా. నరేందర్ కుమార్ బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ రాజారావు మాట్లాడుతూ.. పది రకాల తులసీ, వాము, లవంగం, సబ్జీ, మల్టీ విటమిన్ మొక్కలతో పాటు దోమలు, కీటకాల నివారణకు లెమన్ గ్రాస్, సెట్రోనెలా లాంటి ఔషధమొక్కలను దాదాపు 1500 పండల ఫీట్ల పొడవు మేర హాస్పిటల్ ఆవరణలో నాటేందుకు ప్లానింగ్ రెడీ చేశామన్నారు. ఔషధ వనాన్ని నెల రోజుల్లోగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు.

మహిళల వాష్ రూమ్‌లో కెమెరా

- మైనర్‌ను అదుపులోకి తీసుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు

జూబ్లీహిల్స్,వెలుగు: మహిళల వాష్ రూమ్‌లో కెమెరా ఆన్ చేసి సెల్‌ఫోన్‌ను ఉంచిన మైనర్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రోడ్ నం.10 లో ఉండే డ్రైవ్ ఇన్ ఫుడ్ కోర్టులో ఓ యువతి హౌస్ కీపింగ్ విభాగంలో పని చేస్తోంది. బుధవారం సాయంత్రం ఆమె వాష్ రూమ్‌కు వెళ్లింది. బాత్రూం కిటికి వద్ద ఓ సెల్‌ఫోన్ ఉన్నట్లు గమనించింది. వెంటనే డ్రైవ్ ఇన్ నిర్వాహకులకు ఈ విషయం చెప్పింది. వారు మొబైల్‌ను తీసుకుని పరిశీలించి కెమెరా ఆన్ చేసి ఉన్నట్లు గుర్తించారు. దీంతో సదరు యువతి జూబ్లీహిల్స్ పోలీసులకు కంప్లయింట్ చేసింది. పోలీసులు కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేపట్టారు. డ్రైవ్ ఇన్‌లో పనిచేసే ఓ మైనర్ బాత్రూంలో సెల్ ఫోన్ పెట్టినట్లు నిర్ధారించారు. అతడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నారు. నల్గొండకు చెందిన ఆ మైనర్‌ను డ్రైవ్ ఇన్‌లో ఎలా పనిలో పెట్టుకున్నారనేది తెలియాల్సి ఉంది.

హాస్పిటల్‌కు వెళ్లొచ్చేలోగా చోరీ

- 8 తులాల బంగారం, 9 లక్షల క్యాష్ కొట్టేసిన దొంగలు

మల్కాజిగిరి, వెలుగు: ఓ ఇంట్లో చోరీకి పాల్పడ్డ దొంగలు భారీగా బంగారం, డబ్బు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన మల్కాజిగిరి పీఎస్ పరిధిలో జరిగింది. దయానంద్ నగర్ స్ట్రీట్ నం.4లో ఉండే మల్లికార్జున్ మంగళవారం ఉదయం 9 గంటలకు తల్లి సత్యనారాయణమ్మను తీసుకుని తార్నాకలోని ఇన్నోవా హాస్పిటల్ కు వెళ్లాడు. అక్కడి నుంచి తల్లిని తీసుకుని దయానంద్ నగర్ లోనే ఉండే తన తమ్ముడికి ఇంటికి వెళ్లాడు. మరుసటి రోజు ఉదయం మల్లికార్జున్ తల్లి అతడి ఇంటికి వెళ్లి చూడగా..డోర్ లాక్ పగుల గొట్టి ఉంది. అల్మారాలోని రూ.9 లక్షల క్యాష్, 8 తులాల బంగారు నగలు కనిపించలేదు. దీంతో చోరీ జరిగినట్లు గుర్తించి కొడుకు మల్లికార్జున్ కు ఆమె విషయం చెప్పింది. అతడు వెంటనే పోలీసులకు కంప్లయింట్ చేశాడు. కేసు ఫైల్ చేసిన పోలీసులు క్లూస్ టీమ్ సాయంతో దర్యాప్తు చేస్తున్నారు.

కార్వీ కేసులో 4 రాష్ట్రాల్లో ఈడీ సోదాలు

- పార్థసారథిని మూడు రోజుల కస్టడీకి కోరిన బెంగళూర్ క్రైమ్ బ్రాంచ్
- పీటీ వారెంట్ క్యాన్సిల్ చేస్తూ హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్,వెలుగు: కార్వీ స్టాక్ బ్రోకింగ్ ఫ్రాడ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బుధవారం 4 రాష్ట్రాల్లోని 18 ప్రాంతాల్లో, కార్వీతో లింకైన 12 కంపెనీలకు చెందిన ఆఫీసుల్లో సోదాలు చేసింది. కార్వీ కేసు నిందితులు పార్థసారథి, వైస్ చైర్మన్ శ్రీకృష్ణ, సీఈవో రాజీవ్ రంజన్, సీఎఫ్ఓ కృష్ణహరి, సెక్రటరీ శైలజ ఇండ్లలో సోదాలు నిర్వహించింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్,అమీర్‌పేట్, నానక్‌రామ్‌గూడ, గచ్చిబౌలి, బెంగళూర్, చెన్నై, ముంబై, ఢిల్లీలోని కార్వీ స్టాక్ బ్రోకింగ్ ఆఫీసుల్లో రైడ్స్ చేపట్టింది. కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుంది. బెంగళూర్ శేషపురం పీఎస్‌లో ఈనెల 8న మరో కేసు రిజిస్టర్ అయ్యింది. బెంగళూర్ క్రైమ్ బ్రాంచ్ ఇన్వెస్టిగేషన్‌లో చైర్మన్ పార్థసారథి,సీఈవో రాజీవ్ రంజన్, సీఎఫ్ఓ కృష్ణహరిని 3 రోజుల కస్టడీకి కోరింది. పార్థసారథికి హెల్త్ కండీషన్ బాగాలేదని జైలు అధికారులు అందుకు నిరాకరించారు. దీంతో బెంగళూర్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు నాంపల్లి కోర్టులో మరో పిటిషన్ ఫైల్ చేశారు. ఈ క్రమంలో పార్థసారథి హైకోర్టును ఆశ్రయించారు. అనారోగ్యం కారణంగా బెంగళూర్ పోలీసుల కస్టడీకి అనుమతించవద్దని కోరాడు. జైలు అధికారులు, డాక్టర్ల రిపోర్ట్ అధారంగా హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. పీటీ వారెంట్‌ను క్యాన్సిల్ చేస్తూ ఆదేశాలు ఇచ్చింది.

భర్త మృతి తట్టుకోలేక భార్య ఆత్మహత్య

అల్వాల్,వెలుగు: చెరువులో పడి భర్త మృతి చెందడాన్ని తట్టుకోలేక భార్య సూసైడ్ చేసుకున్న ఘటన అల్వాల్ పీఎస్ పరిధిలో జరిగింది. ఇందిరానగర్‌లో ఉంటున్న లక్ష్మి భర్త నెలరోజుల క్రితం చేపలు పట్టేందుకు వెళ్లి చెరువులో పడి చనిపోయాడు. అప్పటి నుంచి లక్ష్మి ఒంటరిగా ఉంటోంది. భర్త మరణాన్ని తట్టుకోలేక మనోవేదనకు గురైన ఆమె బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని టైమ్‌లో ఫ్యాన్ కు ఉరేసుకుంది. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. డెడ్ బాడీని ఉస్మానియాకు తరలించారు.

పే స్కేల్ జీవోను అమలు చేయాలె

- వీఆర్ఏ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశం

ఖైరతాబాద్, వెలుగు: వీఆర్ఏలకు పే స్కేల్ జీవోను అమలు చేయాలని విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశం డిమాండ్ చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 23 వేల విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లలో 2,900 మంది రిక్రూట్ మెంట్ ద్వారా సెలక్ట్ అయ్యారన్నారు. వీఆర్ఏలకు అర్హత ఆధారంగా బేసిక్ కల్పిస్తానని, ఇతర శాఖల్లో సర్దుబాటు చేస్తానని సీఎం కేసీఆర్ చేసిన ప్రకటన ఇప్పటికీ అమలు కావడం లేదన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించకపఓతే రాబోయే రోజుల్లో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

LOST PASSPORT

I, Deepika Rangaraju D/o. Srinivas Rangaraju, R/o. Flat No. 7, RSQ 2, JNTUHCEH, JNTU, Hyd-85, T.S., have Lost my Original Indian passport No. **M6836328** issued on 07-03-2015 and expiry on 06-03-2025 while travelling from hostel towards a Supermarket near JNTU. If any one found Please
Cont:8885543111

టోలిచౌకిలో వ్యక్తి హత్య

- నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు

మెహిదీపట్నం, వెలుగు: వ్యక్తి హత్యకు గురైన ఘటన గోల్కొండ పీఎస్ పరిధిలో జరిగింది. టోలిచౌకిలోని నదీమ్ కాలనీకి చెందిన సయ్యద్ జిలాని(50) స్థానికంగా ఉండే ఓ కిరాణా షాప్ లో పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి షాప్ నుంచి ఇంటికి వస్తున్నట్లు భార్యకు ఫోన్ చేసి చెప్పాడు. ఎంతసేపటికీ జిలాని రాకపోవడంతో భార్య ఫర్జానా బేగం రాత్రి 11.30 గంటలకు అతడికి ఫోన్ చేసింది. మరో వ్యక్తి జిలాని కాల్ లిఫ్ట్ చేసి ఆమెతో మాట్లాడాడు. అనుమానంతో ఫర్జానా తన కూతురిని తీసుకుని జిలాని కోసం షాప్ దగ్గరికి బయలుదేరింది. మెహబూబ్ గార్డెన్ సమీపంలో జనాలు గూమిగూడి ఉండటంతో అక్కడికి వెళ్లి చూడగా జిలాని డెడ్ బాడీ ఉంది. బంధువైన షేక్ ఇమ్రాన్ కుటుంబస భ్యులపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫర్జానా పోలీసులకు కంప్లయింట్ చేసింది. పోలీసులు కేసు ఫైల్ చేసి దర్యాప్తు ప్రారంభించారు. డెడ్ బాడీని ఉస్మానియాకు తరలించారు. నిందితుడి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.

AVN INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY
Accredited by NAAC & NBA (Affiliated to JNTU Hyderabad)
Koheda Road, Ibrahimpatnam (M), R.R.Dist, T.S. 501510
Ph: 9248011441/2/6/8, Website: www.avniet.ac.in
ECET SPOT ADMISSIONS A.Y. 2021-22
Few seats are available in II year B.Tech (Lateral Entry Scheme) in **Civil, CSE, CSM, CSD, CSC, ECE & MECH**. Interested candidates are requested to report on **25.09.2021 at 10.30A.M.** with all original certificates at college campus. Above seats will be filled as per spot admission guidelines given by Convener TSECET-2021.
Sd/- CHAIRMAN, AVN Group of Institutions

HYDERABAD INSTITUTE OF TECHNOLOGY AND MANAGEMENT (HITAM)
AUTONOMOUS
(Affiliated to JNTUH, Approved by AICTE and NAAC A+ Accredited, NBA Accredited CSE & ECE)
Gowdavelli(V), Medchal(M), Medchal(Dist),Telangana- 501 401.
Ph:924 700 1102, e-mail: admissions@hitam.org, Website: www.hitam.org
SPOT ADMISSION FOR (2nd YEAR LATERAL ENTRY) TSECET:2021
EEE, MECH, ECE, CSE, CSE(IOT), CSE (Cyber Security), CSE (Data Science), CSE(AI&ML)
Applications can be obtained from college campus. Last date to submit filled in applications along with copies of certificates is **25.09.2021 5:00PM.** Seats will be allotted as per the guidelines by the TSCHE. Tuition Fee Rs.82,000 per year. Applications can also be submitted online through link available in **www.hitam.org**
Sd/- PRINCIPAL

NARSIMHA REDDY ENGINEERING COLLEGE
UGC AUTONOMOUS
(Approved by AICTE, New Delhi & Permanently Affiliated to JNTUH, Hyderabad)
All Branchs are Accredited by NBA & NAAC with A-GRADE, UGC 2(f), 12 (B)
S.NO:518, Maisammaguda (V),Dhulapally (P), Near Kompally, Medchal (M). Secunderabad -500 100, Cell: 9951688777/9000995454/9949092454.
ECET - 2021 SPOT ADMISSIONS
Interested and eligible candidates can attended for spot admissions into B.Tech 2nd year (Lateral Entry Scheme) CSE, ECE, EEE, MECH, CIVIL,CSC,CSD & CSM Courses on 25.09.2021 in the college campus.
The admissions will be made as per guidelines given by Convenor, TSECET – 2021 ADMISSIONS.
Date: 23-09-2021 Sd/- CHAIRMAN

HYDERABAD INSTITUTE OF TECHNOLOGY AND MANAGEMENT (HITAM)
AUTONOMOUS
(Affiliated to JNTUH, Approved by AICTE and NAAC A+ Accredited, NBA Accredited CSE & ECE)
Gowdavelli(V), Medchal(M), Medchal(Dist),Telangana- 501 401.
Ph:924 700 1102, e-mail: admissions@hitam.org, Website: www.hitam.org
B - CATEGORY ADMISSION - TSEAMCET:2021
Applications are invited from the eligible candidates for the admission into the following courses of B.Tech under B-Category.

BRANCH	EEE	MECH	ECE	CSE	CSE (IOT)	CSE (Cyber Security)	CSE (Data Science)	CSE (AI&ML)
Intake	60	60	60	120	60	60	60	60
B-Category Seats	18	18	18	36	18	18	18	18

Applications can be obtained from college campus. Last date to submit filled in applications along with copies of certificates is 15.10.2021 5:00PM. Seats will be allotted as per the guidelines by the TSCHE. Tuition Fee Rs.82,000 per year. Applications can also be submitted online through link available in **www.hitam.org**
Sd/- PRINCIPAL

MALLA REDDY ENGINEERING COLLEGE AND MANAGEMENT SCIENCES
(Approved by AICTE, New Delhi and Affiliated to JNTU Hyderabad) EAMCET CODE: MREM
Kistapur, Medchal-Malkajgiri District-501401. Ph. Nos. 9346009393, 9346009494, http://www.mrem.ac.in
NOTIFICATION FOR ADMISSIONS INTO B.TECH- I YEAR
UNDER CATEGORY "B" SEATS (2021-2022)

Courses	Civil	EEE	Mech.	ECE	CSE	IT	CSE (AI&ML)	CSE (CS)	CSE (DS)	CSE (IOT)
INTAKE	30	60	30	60	60	60	60	60	60	60
B- CATEGORY	9	18	9	18	18	18	18	18	18	18

Applications are available in the college office on all working days from **9:00 AM to 5:00 PM** or Application Form can be downloaded from College Website. The last date for the submission of filled in application is 15.10.2021 along with relevant documents and the eligibility criteria for admission will be as per the Govt. of Telangana (Tuition Fee is Rs. 60,000/-)
Sd/- Principal

IARE INSTITUTE OF AERONAUTICAL ENGINEERING
Autonomous Institute, NAAC Accreditation with 'A' Grade, Accredited by NBA, NIRF and ARIIA Rankings
COUNSELLING CODE : IARE
Dundigal, Hyderabad – 500 043, Telangana, India. Phone: 040-29705852,53,54, 8886234501, 8886234502. Email : Info@iare.ac.in www.iare.ac.in
B.TECH – II YEAR (LATERAL ENTRY) SPOT ADMISSION NOTIFICATION FOR TS ECET – 2021
COURSES: B.Tech (AERONAUTICAL, CSE, CSE(AI & ML), CSE (DS), CSE(CS), CSIT, IT, ECE, EEE, MECHANICAL, CIVIL)
Few vacancies are available for admissions into B.Tech II Year under institutional spot admissions for the academic year 2021 - 22. Interested students may report to the college on 24 September, 2021 with all the original certificates at 10.00 Hrs
Seat allotment will be made as per the guidelines given by convener **TS ECET** - 2021 admissions. Students admitted under spot admissions are not eligible for fee reimbursement.
Tuition Fee: **Rs. 90,000**/- per annum PRINCIPAL

SRI CHAITANYA TECHNICAL CAMPUS
(Affiliated to JNTUH, Approved by AICTE, Regd. by Govt. of TS.)
Sheriguda (V), Ibrahimpatnam (M), Ranga Reddy Dist: 9603385732
www.srichaitanya.ac.in TSECET Code : CHET
SPOT ADMISSIONS FOR LATERAL ENTRY – ECET – 2021-2022
Courses: CIVIL | CSE | ECE | EEE | MECH
Few leftover seats are available in the above mentioned branches in B.Tech 2nd Year Lateral Entry **ECET-2021-22.** Interested and Eligible candidates may submit their applications in person on or before **24.09.2021** at college campus. The date of Institutional Spot admissions is **25th September 2021** at 10 am. Candidates must carry all Original certificates along with a tuition fee of Rs.55000/- PA.
Sd/- Principal

Estd:2004 www.sphoorthyengg.ac.in Co-Education
SPHOORTHY ENGINEERING COLLEGE
Nadergul(Vill.), Sagar Road, Near L.B. Nagar, Hyd., Telangana-501510.
B.TECH-(Lateral Entry) SPOT ADMISSIONS NOTIFICATION
Applications are invited from eligible candidates who should attend with all original certificates on 25/09/2021. Seats will be allotted as per the guidelines of the Convenor, TSECET-2021. Contact No's: **9966631091, 9392119392**

Course	Branch	On
B.Tech - Lateral Entry	CSE (AI&ML, Data Science, Cyber Security)	25-09-2021

SRI VENKATESWARA ENGINEERING COLLEGE
(Sponsored by the Exhibition Society, Hyderabad)
Approved by AICTE, New Delhi and Affiliated to JNTU, Hyderabad (ISO 9001:2015 Certified by International Accreditation Forum (IAF))
TSECET/TS EAMCET Code: SVES
NH-65, Amaravadi Nagar, Suryapet – 508213, Telangana
Phone No:253947, 253948 (Code: 08684), Cell:9010551333, 9010552333
SPOT ADMISSION NOTIFICATION FOR B.TECH II YR (LES) 2021-22
Few seats are available in **EEE, ECE, CSE, Civil & Mechanical Engineering**
DATE OF SPOT ADMISSION: 25.09.2021
Applications are invited from eligible candidates to attend with all original certificates on or before **24-09-2021** in the college premises. Admissions will be made as per guidelines prescribed by the Convenor, TSECET-2021.
Date:22-09-2021, Suryapet Sd/- Hony. Secretary

MALLA REDDY ENGINEERING COLLEGE AND MANAGEMENT SCIENCES
(Approved by AICTE, New Delhi and Affiliated to JNTUH, Hyderabad)
Kistapur, Medchal, Malkajgiri District-501401. Phone : 9346009393, 9346009494. www.mrem.ac.in
SPOT ADMISSIONS FOR (B.Tech 2ND YEAR) ECET - 2021-22
Branches: | CIV | EEE | MECH | ECE | CSE | IT | CSC | CSD | CSM | CSO |
Seats are available in the above branches in **ECET 2021-22.** Interested and eligible candidates are requested to come along with all original certificates & Tuition Fee Rs. 60,000/- on or before **24th September 2021 at 10 am to 4 pm** to attend for Spot Admission in the college campus.
Date : 23.09.2021 Sd/- Principal

MAHAVEER INSTITUTE OF SCIENCE AND TECHNOLOGY Code MHVR
AAR MAHAVEER ENGINEERING COLLEGE Code AARM
(Sponsored by Mahaveer Educational Society)
Vyasapuri, Bandlaguda, Post: Keshavgiri, Hyderabad-500005
Ph: 7013490832, 9908007788, 9550544411
SPOT ADMISSIONS FOR B.TECH -II (LATERAL ENTRY) TSECET 2021-22
Courses: ECE, EEE, CSE, CSE (AI & ML), IT, MECH, CIVIL, AERO
MAHAVEER INSTITUTE OF SCIENCE & TECHNOLOGY - Tuition Fee Rs. 66,000/-
AAR MAHAVEER ENGINEERING COLLEGE-AARM - Tuition Fee Rs. 48,000/-
Seats are available in the above branches in TSECET-21. Interested and eligible candidates are requested to come along with all original certificates & Fee on **25-09-2021 at 10.00 AM to 4.00 PM** to attend for spot admission in college campus. For further details visit: **www.mist.ac.in** & **www.aarm.ac.in**. Hostel and transport facility available for boys and girls.
Sd/- Principal

SRI VENKATESWARA ENGINEERING COLLEGE
(Sponsored by the Exhibition Society, Hyderabad)
(Affiliated to Jawaharlal Nehru Technological University, Hyderabad)
Approved by the All India Council for Technical Education, New Delhi)
(ISO 9001:2015 Certified by International Accreditation Forum (IAF))
Suryapet–508 213, Suryapet Dt. (TS) Ph: 253947, 253948 (Code: 08684), Cell:9010551333, 9010552333, e-mail: principal@sves-srpt.ac.in, www.sves-srpt.ac.in
Notification for Admission in to B.Tech 1st Year under "B" Category Seats
Applications are invited from the eligible candidates for admission into B.Tech 1st year under "B" category seats for the academic year 2021-2022 as per the college details given below:
a) **Status: Non-Minority**
b) **"B" category seats available branch wise (30%)**

Course	EEE	ECE	CSE	CIVIL	ME
Intake	60	60	60	60	30
"B" Category	18	18	18	18	09

EAMCET Code: SVES

c) **Application format:** Applications can be had from the office of the college in person on all working days between 10.00AM to 05.00PM or the same can be downloaded from the website (www.sves-srpt.ac.in).
d) **Registration fee to be paid :** NIL
e) **Tuition fee to be paid: Rs.50000/- per annum as fixed by TAFRC.**
f) **Last date for submission: 08th October, 2021.**
g) **Mode of submission (online/In person) and details of college web portal: www.sves-srpt.ac.in.** Filled in applications should be submitted on or before 08-10-2021, along with original certificates and a set of Xerox copies.
h) **Venue for collecting blank application if submitted in person:** At the above address of the college.
The admissions will be made as per the norms and guidelines issued by the Telangana State Council of Higher Education (TSCHE), Hyderabad.
For further details Please contact **Ph: 9010551333, 9010552333.** Sd/- HONY. SECRETARY